


# ఫోటోగ్రాఫర్లపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మే 29 :**బుధవారం ఘట్కేసర్ మండలం లోని మేడిపల్లి లో ఒక ఫంక్షన్ హాల్ లో జరిగిన పెళ్లిలో ఫోటోగ్రాఫర్ ని సెల్ తో ఫోటోను తీయనందుకు దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘట నేపథ్యంలో గురువారం పురపాలక కేంద్రంలోని మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేతాజీ చౌరస్తా నుండి ఫోటోగ్రాఫర్లపై దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని నిరసన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు దోర్నాల గణేష్ సభ్యులతో కలిసి నిరసన ర్యాలీలో పాల్గొన్నరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకు తెరువు కోసం ఫోటోగ్రఫీ చేస్తున్న వ్యక్తులను ఇలా ఫోన్ పేరిట ఫోటోలు తీయనంతకు దాడి చేయడం సరైనది కాదని ఆయన ఖండించారు. ఫోటోగ్రాఫర్ వృత్తిగా కొనసాగుతున్న వ్యక్తులను అసభ్య పదజాలాన్ని దూషిస్తూ ఇలా దాడి చేయడం ఇలాంటి వ్యక్తులను వెంటనే కఠినంగా శిక్షించి ఫోటోగ్రాఫర్లకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు చింతల రామకృష్ణ మండల ఉపాధ్యక్షులు కేమ విష్ణుమూర్తి కోశాధికారి రవ్వ నవీన్ మాజీ అధ్యక్షులు గుద్దేటి పాండు సహాయ కార్యదర్శి మాచర్ల కృష్ణ ఆనందం కార్యవర్గ సభ్యులు సకినాలసిద్దేశ్వర ,చెరిపెల్లి గణేష్, ఎర్రవలస్వామి. సభ్యులచెరిపెల్లి లక్ష్మణ్ ,పెండెం బాలలింగం, దోర్నాల బాలరత్నం ,కంచుగట్ల జంగయ్య, చెక్క మల్లేశం, రాయబండి వెంకటాచారి, దోర్నాల సదానందం ,దొడ్డమోని వంశీధర్ ,పుట్టపాక సంతోష్, మీసాల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో కిన్నెరసానిలో మంత్రి సీతక్కకు సన్మానం





**పాల్వంచ టౌన్ మే 29 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ మండలం పరిధిలోని కిన్నెరసాని లో ఆదివాసి శిక్షణా తరగతుల సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ శిశు దివ్యాంగుల సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ (సీతక్క) ను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గురువారం కిన్నెరసానిలో ఆదివాసి అవగాహన కార్యక్రమము అనంతరం రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తో పాటు కాంగ్రెస్ నాయకులు ఆమెను శాలువా, బొకేలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రంశెట్టి ముత్తయ్య, జిల్లా లేబర్ సెల్ చైర్మన్ సాధం రామకృష్ణ, మండల పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మెలిగ మహేష్, పైడిపల్లి మహేష్, ఎల్ డి ఎం కోఆర్డినేటర్ బద్దికిషోర్, కాంగ్రెస్ నాయకులు వై. వెంకటేశ్వర్లు, గంగిరెడ్డి భువన సుందర్ రెడ్డి, ఎస్.కె చాంద్ పాషా, కాపర్తి వెంకటాచారి, చింత నాగరాజు, అడ్వకేట్ శివారెడ్డి, ఉండేటి శాంతి వర్ధన్, వాసుమల్ల సుందర్రావు, డిష్ నాగేశ్వరరావు, సాంబయ్య, ఎర్రంశెట్టి మధు, మాలోత్ కోటి నాయక్, హెచ్ మధు, సందు ప్రభాకర్, ఎస్కే బాషా, కొత్తపల్లి రవి, కటుకూరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బూటకపు ఎన్ కౌంటర్లతో ప్రజా ఉద్యమాలు ఆగవు




**గార్ల, నవభూమి,మే 29:** బూటకపు ఎన్ కౌంటర్లు, నిర్బంధాలతో ప్రజా ఉద్యమాలు అణచి వేయాడానికి పాలకులు అనుసరిస్తున్న వైఖరిని విరమించుకోవాలని న్యూ డెమోక్రసి పార్టీ మహబూబాబాద్ జిల్లా నాయకుడు జి. సక్రు అన్నారు. గార్ల మండలం అంజనా పురం గ్రామం సమీపంలోని కాచనపల్లి అమరవీరుల 34 వ వర్ధంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తున్న విప్లవ యోధులను ఎన్ కౌంటర్ల పేరుతో హతమార్చడం సరైన విధానం కాదన్నారు. అమరవీరుల ఆశయ సాధనకు కార్యకర్తలు పునరంకితం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సుధాకర్, మంగీలాల్, నాగ, ప్రశాంత్, సాయి, శాంతి, రజిత, తదితరులు పాల్గొన్నారు.

## జీడిపల్లిలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం

### రైతులకు అవగాహన కల్పించిన శాస్త్రవేత్తలు,ఏఈఓ కీర్తి





**కల్వకుర్తి,మే 29,నవభూమిన్యూస్:-** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం జీడిపల్లి గ్రామంలో రైతు వేదిక దగ్గర రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు అని ఏఈఓ కీర్తి తెలిపారు.రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం లో భాగంగా జీడిపల్లి గ్రామంలో రైతు వేదిక లో రాజేంద్రనగర్ నుండి వచ్చిన శాస్త్రవేత్తలు డాక్టర్ త్రివేణి మరియు డాక్టర్ స్వరూప అలాగే ఏ ఈ ఓ కీర్తి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ముఖ్యంగా రైతులు రసాయన ఎరువులు తగ్గించి సేంద్రీయ ఎరువులు,పచిరోట్టే ఎరువులు వాడాలని జీడిపల్లి గ్రామ రైతులకు తెలియజేశారు,అలాగే రైతులు కచ్చితంగా పంట మార్పిడి చేయాలని సూచించారు. అలాగే రైతు విత్తనం విత్తుకున్న దగ్గర నుండి మరల పంట అమ్ముకునే వరకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అని వాటిపై అవగాహన కల్పించి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి శాస్త్రవేత్తలు జీడిపల్లి గ్రామ రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీడిపల్లి గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## విత్తనదుకాణాలనుతనిఖీ చేసిన అధికారులు

**ఎర్రుపాలెం,నవభూమి,మే 29:** మండల పరిధిలోని విత్తన దుకాణాలను గురు వారం ఆకస్మికంగా తనిఖీ చేసిన టాస్క్ ఫోర్స్ బృందం. ఈ తనిఖీలో మండల వ్యవసాయ అధికారి బి సాయి శివ,సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు విత్తన దుకాణ దారుల లైసెన్సులు,విత్తనాల స్టాకును, ఇన్వాయిస్ లను,బిల్ బుక్స్ ని పరిశీ లించారు. ఏవో సాయి శివ మాట్లాడుతూ విత్తనచట్టం1966 కి లోబడి క్రయ విక్రయాలు జరపాలని దుకాణదారులకు ఆదేశించారు. ఎస్సై రమేష్ బాబు మాట్లా డుతూ నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. నకిలీ విత్తనాలు అమ్మిన వారిపైన చట్ట పరమైన చర్యలు తప్పవని అన్నారు. రైతులు కూడా ఏ విత్తన దుకాణంలో విత్తనాలు కొన్న వారి వద్ద నుండి తప్పని సరిగా రసీదు తీసుకొని దానిని జాగ్రత్త పరుసుకోవాలన్నారు.

### కాంగ్రెస్ ప్రభుత్వం లాల్ సింగ్ నాయక్

# సముచిత పదవి ఇచ్చి గౌరవించాలి

◆ ఏజెన్సీ పరిరక్షణ కమిటీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్యా రవి నాయక్



**రుద్రంపూర్ మే 29 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం ఏజెన్సీ పరిరక్షణ కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం మాలోత్ గీత కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రవి నాయక్ మాట్లాడుతూ లంబాడాలకు నామినేటెడ్ పదవులలో ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 5 ఎస్టీ నియోజకవర్గాలు ఉన్నప్పటికీ కేవలం ఒక సీటు ఇచ్చి లంబాడాలకు ప్రాధాన్యత తగ్గించారని, అయినా కూడ కాంగ్రెస్ పార్టీ మీద అభిమానంతో జిల్లాలో కాంగ్రెస్ అభ్యర్థులతో పాటు కొత్తగూడెంలో సిపిఐ అభ్యర్థి విజయానికి ఏజెన్సీ పర్యవేక్షణ కమిటీ తరపున కృషి చేశామన్నారు. రాష్ట్ర నామినెట్ పదవుల్లో కూడ గిరిజన లంబాడాలకు సముచిత స్థానం కల్పించలేదని, ఉమ్మడి జిల్లా నుండి ఒక్క పదవి కూడ లంబాడాలకు ఇవ్వలేదని, త్వరలో ప్రకటించనున్న జిల్లా గ్రంథాలయ చైర్మన్ పదవి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం, అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఎదిరించి అనేక ఉద్యమాలు, కార్యక్రమాలు చేసి అనేక తప్పుడు కేసులు ఎదుర్కొని కూడ గిరిజన సామాజిక వర్గాన్ని ఏకం చేసి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటు కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఏజెన్సీ పరిరక్షణ కమిటీ ద్వారా నియోజకవర్గాల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేస్తూ ప్రభుత్వ ఏర్పాటు కోసం కీలకంగా పనిచేసిన, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లాల్ సింగ్ నాయక్ కు ఇవ్వాలన్నారు. జిల్లాలో కీలకమైన గ్రంథాలయ చైర్మన్ పోస్టును కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, అభ్యుదయ వాది లాల్ సింగ్ నాయక్ కు ఇవ్వడం ద్వార గిరిజన లంబాడాలకు కాంగ్రెస్ ప్రభుత్వం సముచిత గౌరవం ఇచ్చినట్టు ఉంటుందని వారు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల్లో లంబాడా సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం జరిగిందని, రాష్ట్ర నామినేటెడ్ కమిటీ పదవుల భర్తీలోనూ ఇదే తీరు కనిపించిందని వారు ఆరోపించారు. దీంతో చాలా మంది లంబాడా సామాజిక వర్గ నాయకులు, కార్యకర్తలు అసంతృప్తికి లోనవుతున్నారని, రాబోయే రోజుల్లో భర్తీ చేయనున్న జిల్లా గ్రంథాలయ చైర్మన్ పదివితో పాటుగా డైరెక్టర్ పదవుల్లో, గిరిజన వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బానోత్ రాందాస్ నాయక్, ఏజెన్సీ పరిరక్షణ కమిటీ నాయకులు బోడ లక్ పతి, బానోత్ చందర్, బానోత్ హరి, బోడ రామ చందర్, లక్ష్మీ, సుజాత తదితరులు పాల్గొన్నారు

# సింగరేణిలో నాణ్యత ప్రమాణాలు పెంచాలి

◆ కోలిండియా, సింగరేణిపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక సమీక్ష




**కొత్తగూడెం మే 29 నవభూమి ప్రతినిధి:** రానున్న రోజుల్లో ఇంధన రంగంలో స్వయం సమృద్ధిని సాధించే విషయంలో ప్రభుత్వ బొగ్గు సంస్థలు డిమాండ్ కు తగినట్టుగా నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేసేలా సమాయత్తపరిచేందుకు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ నడుం కట్టింది. ఇందులో భాగంగా కోలిండియా సహా సింగరేణిపై కీలక సమీక్ష సమావేశాన్ని నిర్వహించింది. ఇందులో బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గింపు, నాణ్యత, సరఫరా తదితర అంశాల్లో ఎదురవుతున్న సవాళ్లు, వాటిపై తీసుకోవాల్సిన చర్యలపై కీలక దిశా నిర్దేశం చేసింది. కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అధ్యక్షతన ఢిల్లీ నుంచి జరిగిన ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో బొగ్గు శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి తరపున సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్ హైదరాబాద్ సింగరేణి భవన్ నుండి ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఎన్.బలరామ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి సంస్థ ప్రగతి, భవిష్యత్తు ప్రణాళికలు తదితర అంశాలపై కూలంకశంగా వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ కార్మికుల జీతాలు, సంక్షేమ కార్యక్రమాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా బొగ్గు ఉత్పత్తి ఖర్చు గణనీయంగా తగ్గించాలన్నారు. ఇందుకోసం కార్మిక సంఘాల సహకారాన్ని తీసుకోవాలని, పని సంస్కృతి మెరుగుపరచాలని సూచించారు. అలాగే ఉత్పత్తి ఖర్చు తగ్గింపునకు సింగరేణి అధికారులు,బొగ్గు మంత్రిత్వ శాఖ నిపుణులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. ఈ కమిటీ ప్రత్యక్షంగా క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతుందని, కమిటీ చేసే ఆచరణాత్మక సూచనలను వెంటనే అమలు జరిపి ఉత్పత్తి ఖర్చును తగ్గించాలని సూచించారు. వినియోగదారులు సింగరేణి సంస్థకు దూరం కాకుండా ఉండాలంటే నాణ్యతపై కూడా గట్టి దృష్టి పెట్టాలన్నారు. బొగ్గు శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్ మాట్లాడుతూ... బొగ్గు సంస్థల మనుగడకు కొత్త గనులను పెంచుకోవడం అత్యంత అవసరమని, అలాగే ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం ద్వారా వినియోగదారులకు బొగ్గు ధర అందుబాటులోకి తీసుకురావొచ్చని, దీంతో అంతిమంగా విద్యుత్ ఉత్పత్తి వ్యయం కూడా తగ్గి ప్రజలకు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆయన కోల్ ఇండియా గనులతో పాటు సింగరేణి గనుల పనితీరును, సంక్షేమ కార్యక్రమాలను సమీక్షించారు. సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం), ఎల్వీ సూర్యనారాయణ రావు (ఆపరేషన్స్), కె.వేంకటేశ్వర్లు (పి అండ్ పి, పా), ఈడీ ఎస్డీఎం.సుభాని తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ గుడి హుండీ ఆదాయం లెక్కింపు

◆ 80 రోజులకు రూ. 23.42 లక్షలు





**పాల్వంచ టౌన్ మే 29 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం, కేశ్వాపురం- జగన్నాథపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి) లో గురువారం భక్తులు వేసిన మొక్కులు, కానుకల హుండీలను విప్పి లెక్కించగా 80 రోజులకు మొత్తం రూ. 23.42,780 లు, విదేశీ నోట్లు-2, విదేశీ నాణెములు-16, వచ్చాయని, అదేవిధంగా హుండీలలోని మిశ్రమ బంగారము, వెండిని మూట కట్టి తిరిగి హుండీలో వేయడం జరిగిందని తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజినీకుమారి, పర్యవేక్షణాధికారిగా జి.సుదర్శన్, కార్యనిర్వహణాధికారి నీలాంకంతేశ్వర స్వామి దేవస్థానం మణుగూరు, దేవస్థానం పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చీకటి కార్తీక్, చెవు గాని పాపారావు, ధర్మరాజుల నాగేశ్వరరావు, సందుపట్ల రమ్య, పెండ్లి రామిరెడ్డి, భూక్య గిరి ప్రసాద్, అడుసుమిల్లి సాయిబాబా, చెరుకూరి శేఖర్ బాబు, దుగ్గిరాల సుధాకర్, పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ హుండీ లెక్కింపులో కరూర్, వైశ్యా బ్యాంక్ మేనేజర్ సిబ్బంది రూరల్ పోలీస్ స్టేషన్ పోలీస్ సిబ్బంది, వివిధ సేవా సంస్థల వారు మొత్తం 75 మంది దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు. పెద్దమ్మ గుడికి ఘనంగా సువర్ణ పుష్పార్చన మండల పరిధిలోని కేశవాపురం- జగన్నాథపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి) లో గురువారం పురస్కరించుకొని అమ్మవారికి 108 సువర్ణ పుష్పములతో వైభవంగా సువర్ణ పుష్పార్చన నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు అర్చకులచే నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజినీకుమారి, పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు, తదితరులు తెలియచేశారు.

## అయ్యా... సార్లు, ఆఫీసర్లు, నమస్కారం నేను మెయిన్ రోడ్డు కథనానికి నవభూమి స్పందన



**సూర్యాపేట టౌన్ నవభూమి ప్రతినిధి:-**సూర్యపేట అంజనం పూరి కాలనీ మెయిన్ రోడ్డుఎన్నో రోజుల నుండి అస్తవ్యస్తంగా ఉండి, వాహనదారులకు ఇబ్బందికరంగా మారిన అంజనపురి కాలనీ రోడ్డుపై గల శీర్షికకు నవభూమి న్యూస్ ఛానల్ వచ్చిన కథనానికి స్పందించిన అధికారులు ఒక్క రోజులోనే మట్టి కంకర తో కప్పి తాత్కాలిక మరమ్మత్తులను చేశారు. కాలనీవాసులు నవభూమి న్యూస్ ఛానల్ ప్రతినిధి కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాలనీ వాసులు తాత్కాలిక మరమత్తు కాకుండా పర్మనెంట్ సొల్యూషన్ కూడా చేయాలని, అధికారులను అంజనాపురి కాలనీవాసులు కోరారు. కాస్త ఊరట కలగడంతో వాహనదారులు సంతోషం వ్యక్తం చేస్తూ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కాలనీ మెయిన్ రోడ్ లో అక్కడక్కడ స్పీడ్ బ్రేకర్స్ వేయాలని కూడా కోరారు

## ప్రజలందరూ సంతోషంగా ఉండాలి: మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి





**సూర్యాపేట టౌన్ నవభూమి ప్రతినిధి:-** ప్రజలందరూ సుఖ సంతోషాలతో, పాడి పంటలతో సంతోషంగా ఉండాలని మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రం ఆరో వార్డు దాసాయిగూడెం లో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బొడ్రాయి మూడవ వార్షికోత్సవం సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. సకాలానికి వర్షాలు కురిసి రైతులు పండించే పంటలకు సహకరించాలని గ్రామ దేవతలైన బొడ్రాయి, ముత్యాలమ్మ వద్ద పూజలు నిర్వహించి ప్రజలను చల్లగా ఉండేలా చూడాలని కోరారు. అంతకుముందు గ్రామస్తులు, మహిళలు బొడ్రాయి వద్ద జలబిందెలు ప్రత్యేక పూజలు, ముత్యాలమ్మ దేవాలయం వద్ద హెూమం,అభిషేకం,బోనాల సమర్పణ, జంతుబలి చేపట్టారు. ఈ సందర్భంగా అర్చకుల ఆశీర్వాదం తీసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అభిమానులు ఆయనతో ఫోటోలు దిగారు. డీజే సౌండ్ తో గ్రామ మహిళలు బోనాలతో ర్యాలీ నిర్వహిస్తూ నృత్యాలు చేయగా వారిని ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, చినుముల శ్రీనివాస్ రెడ్డి, సైదిరెడ్డి, లక్ష్మయ్య,సైదులు,శ్రీశైలం, మీనయ్య,తిరుమలేష్, మల్లేష్, , కరుణాకర్ రెడ్డి,నాగుల వాసు, సాయి నేత తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి 1రోజు జైలు శిక్ష

### నలుగురికి జరిమానా.. సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం



**సూర్యాపేట టౌన్ నవభూమి ప్రతినిధి:-**మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ లిజిల్లా ఎస్పీ, నరసింహ, ఐపీఎస్ లి ఆదేశాల మేరకు సూర్యాపేట పట్టణంలోని పలు ప్రాంతంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తూ లిఅయిదు మంది (05) పట్టుబడినట్లు ఎస్సై సాయిరాం తెలిపారు. పట్టుబడిన వారిని ఈరోజు 29-05-2025 నాడు కోర్టులో హాజరు పరచగా సూర్యాపేట లిద్వితీయ శ్రేణి న్యాయమూర్తి శ్రీమతి బి.వి.రమణిలి లిఒక్కరికి ఒక్క రోజు జైలు శిక్షలి మరియు లిరూ.2,000/- జరిమానాలి, అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడిపిన మిగతా లినలుగురికి (04) కలిపి రూ.3,500/- జరిమానాలి విధిస్తూ జడ్జి తీర్పు చెప్పినట్లు లిట్రాఫిక్ ఎస్ఐ సాయిరాంలి తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడే వారికి చలానాలు విధించడంతో పాటు కోర్టులో హాజరుపరుస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# జిల్లా ఎస్పీ పవార్ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్

◆ పత్రాలు లేని 98, బైకులు,16 ఆటోలు, 220 మద్యం బాటిళ్లు స్వాధీనం ◆ ప్రజల భద్రతకే కార్డన్ సెర్చ్... ఎస్పీ



**మిర్యాలగూడ నవభూమి, మే 29:-** ప్రజల భద్రత, రక్షణ, సంక్షేమం కోసమే కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నామని నల్గొండ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శరత్ చంద్ర పవార్ అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని ప్రకాష్ నగర్ లో గురువారం తెల్లవారుజామున పోలీసులు ఎస్పీ పవార్ పర్యవేక్షణలో కార్డన్ సర్చ్ నిర్వహించారు. మిర్యాలగూడ డిఎస్పి కె.రాజశేఖర్రాజు ఆధ్వర్యంలో 280 మంది పోలీసు సిబ్బంది బృందాలుగా ఏర్పడి ప్రకాష్ నగర్ లో జల్లెడ పట్టారు. ఇందులో ఏడుగురు ఇన్స్పెక్టర్లు, 27 మంది ఎస్ఐలు, 246 మంది ఎఎస్ఐలు, హెడ్ కానిస్టేబులు, కానిస్టేబుల్స్, హెూంగార్డులు తొలుత ప్రకాశ్ నగర్ ను అష్టదిగ్బంధనం చేశారు. అనంతరం ఇంటింటికి వెళ్లి తనిఖీలు నిర్వహించారు. కాలనీవాసులు, అద్దెకు ఉంటున్న వ్యక్తుల వివరాలు ఆధార్ కార్డులను పరిశీలించారు. వాహనాల పత్రాలను క్షుణంగా తనిఖీ చేశారు. ఎలాంటి ధ్రువపత్రాలు లేని 98 మోటార్ సైకిళ్ళు,16 ఆటోరిక్షా లు, మూడు కార్లు, ఒక ట్రాక్టర్, 220 మద్యం బాటిల్ల ను స్వాధీనం చేసుకున్నారు, వాహనాలను ఎస్పి పవార్ పరిశీలించి వివరాలు విలేఖరుల సమావేశంలో వెల్లడించారు. అసాంఘిక శక్తులకు, సైబర్ నేరాలకు, గంజాయి, మాదకద్రవ్యాలు, దొంగతనాలకు అడ్డుకట్ట వేసేందుకు కార్డన్ సెర్చ్ నిర్వహించినట్లు చెప్పారు. యువత గంజాయి, మద్యం, గుట్కా వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. తమ వద్ద ఉన్న ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా అనుమానితులను, పాత నేరస్తులను గుర్తించామని తెలిపారు. మొత్తం 50 మందిని గాంజా టెస్ట్ నిర్వహించగా 8 మంది సేవించినట్టు టెస్టులో రిపోర్ట్స్ రావడం జరిగిందని, వీరు ఎక్కడి నుంచి కొనుగోలు చేసి సేవించారనే దానిపైన విచారణ జరుపుతున్నామని అన్నారు. కాలనీల్లో, నివాస ప్రాంతాల్లో అనుమానితులు ఎవరైనా కనబడితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మిర్యాలగూడ ఒన్, టూ టౌన్, రూరల్, నాగార్జునసాగర్, హాలియా ఇన్స్పెక్టర్లు మొతిరాం, సోమనర్సయ్య, పిఎన్డి ప్రసాద్, కె.శ్రీనునాయక్, ఎస్ఐ లు, డాగ్ స్క్వాడ్ ఉన్నారు.





## ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు: ఎస్సై చలికంటి నరేష్

**గరిడేపల్లి-నవభూమి :**ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై చలికంటి నరేష్ తెలిపారు. గురువారం మండల కేంద్రమైన గరిడేపల్లి ప్రధాన రహదారిపై పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి రోడ్డుకు ఇరువైపులా ఉన్న అక్రమాలను తొలగించారు. ట్రాఫిక్ కు అడ్డంగా నిలిచే వాహనాలను తొలగించి, డ్రైవింగ్ నిబంధనలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్ వయసులో వాహనాలు నడపడం చాలా ప్రమాదకరమని, ఒక్కసారి పట్టుబడితే మోటార్ వాహన చట్టం ప్రకారం 25 సంవత్సరాల వరకు డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వడం సాధ్యం కాదని హెచ్చరించారు.ప్రమాద నివారణ కోసంరోజూ వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామని, ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచే కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. మోటార్ సైకిల్, ఆటో, కార్లు వంటి వాహనాలు నడుపుతూ నిబంధనలు పాటించని వారిపై ఫైన్ లు విధించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. హెల్మెట్, సీటుబెల్ట్ తప్పనిసరిగా ధరించాలి. ఓవర్ స్పీడ్, డ్రైవింగ్లో మొబైల్ ఫోన్ వాడకాన్ని నివారించాలి. మద్యం సేవించి వాహనం నడపకూడదు. రోడ్డు సంకేతాలను పాటించాలి.ఫుట్‌పాత్ మీద పార్కింగ్ చేసిన వాహనాలను సీల్ చేస్తాం హెచ్చరించారు. రోడ్డుమీద ప్రతి



ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి నిబంధనలను పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్ఐ సురేష్ రెడ్డి, యువరాజు, అవినాష్, ప్రశాంత్ కుమార్, గోపయ్య, సురేష్ కుమార్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పట్టణంలో రెస్క్యూ టీంల ఏర్పాటు

### 2న వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక ర్యాలీ



**మిర్యాలగూడ నవభూమి, మే 28:-** మిర్యాలగూడ పట్టణంలో వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని రెస్క్యూ టీంల ఏర్పాటు, ప్రధాన మురుగు కాలువలలో పూడిక తీసే పనులు చేపడుతున్నట్టు మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్ తెలిపారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, కిరణ్ ల పర్యవేక్షణలో వార్డు ఆఫీసర్లు వారి వార్డుల్లో 12 మంది జవాన్లు, ఏడుగురు సిబ్బంది భారీ వర్షాలు వస్తె సహాయక చర్యలు తీసుకుంటారని తెలిపారు. పల్లపు 6ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తారని తెలిపారు. అదేవిధంగా కార్యాలయంలో 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా కంట్రోల్ రూం కూడా ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఒన్ టౌన్ ప్రజలు 9581263464, టూ టౌన్ ప్రజలు 9666290488 నంబర్లకు చేసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. ప్రజల నుండి ఫిర్యాదులను రిజిస్టర్ నమోదు చేసి ఎటీఆర్ తమకు అందించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. అదేవిధంగా మిర్యాలగూడ పట్టణంలో రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2నుండి వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక ప్రారంభం చేయనున్నందున స్థానిక రాజీవ్ చౌక్ నుండి జూనియర్ కాలేజీ వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. ప్రజలు వంద రోజుల కార్యాచరణ ప్రణాళికను విజయవంతం చేయాలని కోరారు. ఆయన వెంట టిపిఓ సోమయ్య, టిపిఎస్ కె.అంజయ్య, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, ఆర్ఓ జి.జ్ఞానేశ్వరి, షాహబాజ్ ఉన్నారు.

## మొబైల్ చార్జింగ్ పెడుతుండగా విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



**కాటారం,మే 29 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని బొమ్మనవాడ కు చెందిన బొమ్మన బాపురెడ్డి అనే వ్యక్తి బుధవారం రోజున రాత్రి సుమారుగా 9 గంటల ప్రాంతంలో మొబైల్ ఫోన్ చార్జింగ్ పెడుతుండగా విద్యుత్ షాక్ తగిలి క్రింద పడి పోయాడు.పెద్ద శబ్దం రాగ వెంటనే గమనించిన తన భార్య లక్ష్మి చూసి ప్రక్క రూంలో నిద్రిస్తున్న కుమారుడు దామోదర్ ను లేపి విషయం చెప్పింది.దామోదర్ వచ్చి చూసే సరికి తండ్రి బాపురెడ్డి శరీరం పై కరంటూ వైర్లను పడి ఉన్నవి. వెందనే గమనించిన కొడుకు దామోదర్అం బులెన్స్ కు సమాచారం ఇచ్చి ప్రక్క ఇంటి వారిని తీసుకుని సుమారు అర్ధరాత్రి ఒంటిగంట ప్రాంతం లో భూపాలపల్లి వంద పడకల ఆసుపత్రి కి వెళ్తుంటే మార్గ మధ్యం లోనే ప్రాణాలు పోయాయి. హాసుపత్రి లో వైద్యులు పరీక్షించి మృతి చెందాడని చెప్పారు.మృతుని భార్య బొమ్మన లక్ష్మీ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కాటారం పోలీసులు తెలిపారు.

## కాళేశ్వరం హుండీ ఆదాయం రూ.కోటి 36 లక్షలు




**కాటారం,మే 29 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం పరిధిలోని కాళేశ్వరం గ్రామంలో సరస్వతి నది పుష్కరాలు 12 రోజులలో సహా మొత్తం 64 రోజులకు 1,36,28,099/- రూపాయలు ఆదాయం వచ్చినట్లు హుండీ పర్యవేక్షణ అధికారి నందనం కవిత బుధవారం తెలిపారు. లెక్కింపు కార్యక్రమం లో కార్యనిర్వహణాధికారి ఎస్.మహేష్,సహాయ కమిషనర్ ఆర్.సునిత పాల్గొన్నారు. గదుల ద్వారా లక్ష 71 వేలు,హోమము ల ద్వారా లక్ష 23 వేలు, శ్రీగ్ర దర్శనం ద్వారా 5 లక్షల 60 వేలు,ప్రసాదముల ద్వారా 1,38,36,552/- హుండీ ల ఆదాయం 1,36,28,099/- మొత్తం 2,83,18,651/- మిశ్రమ బంగారం 15 గ్రాములు వచ్చింది.ఈ కార్యక్రమంలో దేవాస్థానం సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, పుష్కరాల ఉత్సవ కమిటీ సభ్యులు, యూనియన్ బ్యాంకు సిబ్బంది.దేవాస్థానం సిబ్బంది, అన్నమయ్య సేవా ట్రస్ట్ కరీంనగర్ సభ్యులు,శ్రీ రాజరాజేశ్వర సేవా సమితి సభ్యులు కామారెడ్డి,శ్రీ వల్లీ సేవా ట్రస్ట్ కరీంనగర్ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాళేశ్వరం ఎస్ఐ తమాషా రెడ్డి,పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## నిరుపయోగంగా ఉన్న వీధిదీపాల స్తంభాలను తొలగించండి సారూ....!

**కల్వకుర్తి,మే 29,నవభూమిన్యూస్:-**నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మున్సిపల్ పట్టణంలోని మహబూబ్ నగర్ చౌరస్తా నుండి శివాజీ చౌక్ వరకు గల ప్రధాన రహదారి డివైడర్ పై నిరుపయోగంగా ఉన్న వీధి దీపాల స్తంభాలను తొలగించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.గతంలో మున్సిపల్ శాఖ నుండి నూతన లైట్లను ఏర్పాటు చేశారు. కానీ పాత వీధి దీపాల స్తంభాలను మాత్రం తొలగించడం మరిచారు. దీంతో ప్రజలు అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తూ,తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.బస్టాండ్ ఎదురుగా,పోస్టాఫీసు ముందు ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్ గత నెల రోజుల నుండి వెలగడం లేదని స్థానికులు చెబుతున్నారు.అధికారులు స్పందించి స్తంభాలను తొలగించి,లైటు వెలిగేలా చూడాలని కల్వకుర్తి పట్టణ ప్రజలు కోరుతున్నారు.





### పెట్రోల్ బంక్‌లలో మోసాలకు పాల్పడుతూ డబ్బులు దోచుకుంటున్న

## అంతరాష్ట్ర సైబర్ ఘరానా మోసగాడు అరెస్టు

◆ రూ.2లక్షల నగదు, ఒక మోటార్ సైకిల్, 6 ఏటీఎం కార్డులు, ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం:డీఎస్పీ రాజశేఖర్‌రాజు

**మిర్యాలగూడ నవభూమి, మే 29:-** పెట్రోల్ బంక్‌లే టార్గెట్‌గా మోసాలకు పాల్పడుతూ డబ్బులను దోచుకుంటున్న అంతరాష్ట్ర సైబర్ ఘరానా మోసగాడిని అరెస్ట్ చేసినట్లు మిర్యాలగూడ డీఎస్పీ కె.రాజశేఖర్‌రాజు తెలిపారు. గురువారం పట్టణంలోని పోలీసు సబ్ డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఈనెల 11న నాగార్జునసాగర్‌లోని పైలాన్ కాలనీలో హైవే పక్కన గల భారత్ పెట్రోల్ బంక్‌లోకి అనాల శివ వెళ్లి అక్కడ పనిచేసే పంప్ బాయ్‌తో తన బావకు ఆరోగ్యం బాగోలేదని డబ్బులు అత్యవసరమని చెప్పి కర్ణాటక బ్యాంక్‌కు సంబంధించిన ఏటీఎం డెబిట్‌కార్డు ఇచ్చి మొదటిసారి స్వైపింగ్ మిషన్‌లో స్వైప్ చేసి రూ.35,350 తీసుకోని వెంటనే రెండవసారి స్వైప్ చేసిమీ రూ.30,250 తీసుకున్నాడన్నారు. బంకులో పని చేసే బాయ్ లంచ్‌కు వెళ్లే సమయంలో బిజీగా ఉన్నది చూసి స్వైపింగ్ మిషన్‌ను తీసుకోని మోసపూరితంగా తన డబ్బులను వాయిడ్ అనే యాప్ ద్వారా తిరిగి తన అకౌంట్‌లోకి రిటర్న్ చేసుకున్నాడు. ఆతను వెళ్లిన అనంతరం డబ్బులు తేడా రావడంతో ఈనెల 16న బ్యాంక్‌కు వెళ్లి చెక్ చేసుకోగా డెబిట్ కార్డు ద్వారా స్వైప్ చేసిన డబ్బులు తిరిగి ఆతని అకౌంట్‌కు వెళ్లినట్లు తెలిసిందని బంక్ యజమాని బొమ్మిరెడ్డి బ్రహ్మారెడ్డి విజయపురి టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. గురువారం పైలాన్‌కాలనీలో పోలీసులు నేర పరిశోధనలో భాగంగా తనిఖీలు నిర్వహిస్తుండగా సాగర్ బార్డర్ చెక్‌పోస్టు వద్ద బైక్‌పై ఒక వ్యక్తి పోలీసులను చూసి వెనక్కి పారిపోతుండగా పోలీసులు వెంబడించి పట్టుకోని విచారించారు. తనది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా నర్సారావుపేట మండలం, రావిపాడు గ్రామమని తన పేరు అనాల శివ అని తాను చేసిన నేరాల చిట్టాను పోలీసులకు తెలిపాడు. ఇదేవిధంగా 33 పెట్రోల్‌బంక్‌లలో నేరానికి పాల్పడినట్లు రూ.9లక్షల వరకు తస్కరించినట్లు ఒప్పుకున్నాడన్నారు. ఇటీవల కాలంలో విజయపురి టౌన్,



సూర్యాపేట రూరల్, మునగాల, జగ్గయ్య పేట(ఆంధ్రా), మేడికొండూరు(ఆంధ్రా), జి.కొండూరు(ఆంధ్రా)లలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బాపట్ల, గుంటూరు, విజయవాడ, పెడన, గుడివాడ, నాగులపాడు, ఒంగోలు, వినుకొండ, ఎడ్లపాడు, చౌడవరం, పురిచేడు, దర్శి, పిడుగురాళ్ల, తెనాలి, కందుకూరు, పొదిలి, గిద్దలూరులలో ఇదే తరహా నేరాలు చేసినట్లు ఒప్పుకున్నాడు. వరుసగా మోసాలకు పాల్పడుతున్న ఇతనికి స్పెషల్ ఐడీ నెంబర్‌ను ఎంటర్ చేసినట్లు డీఎస్పీ తెలిపారు. నిందితుడి నుంచి రూ.2లక్షల నగదు, గ్లామర్ బైక్, 6 ఏటీఎం కార్డులు, ఒక మొబైల్‌ను స్వాదీనం చేసుకోని నిందితుడిని అరెస్టు చేసి స్థానిక జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరచినట్లు తెలిపారు. సమావేశంలో సాగర్ సీఐ శ్రీనునాయక్, ఎస్ఐ సంపత్, పోలీసు సిబ్బంది రామకోటి, జావెద్, సురేష్, సతీష్, వెంకన్న ఉన్నారు.

## డివిజన్ స్థాయి ఎరువుల డీలర్లతో సమావేశం

◆ ఈ పాస్ మిషన్ల ద్వారానే ఎరువులు విక్రయించాలి

**కాటారం,మే 29 నవభూమి ప్రతినిధి:**జిల్లాలో ఎరువుల వ్యాపారస్తులు ఈ పాస్ మిషన్ల ద్వారానే ఎరువులను విక్రయించాలని భూపాలపల్లి జిల్లా టెక్నికల్ ఏడిఏ బాబురావు తెలిపారు.ఈపాస్ మిషన్లో న్యూ సాఫ్ట్వేర్ అప్డేటెడ్ కార్యక్రమాన్ని గురువారం మండలం కాటారం రైతు వేదిక కార్యాలయంలో ప్రారంభించారు.వ్యవసాయ శాఖ డివిజన్లోని కాటారం,మహాదేవపూర్,మహా ముత్తారం, మలహర్రావు, పలిమెల, మండలాలకు చెందిన ఎరువుల డీలర్లతో సమావేశం నిర్వహించారు. చెరువుల విక్రయాలను ఆధార్ బయోమెట్రిక్ అనుసంధానంగా అప్డేటెడ్ న్యూ వెర్షన్ సాఫ్ట్వేర్ను డీలర్లు అప్డేట్ చేసుకోవాలని సూచించారు. పాతం ఈ పాస్ మిషన్లు కలిగిన డీలర్లకు కొత్త మిషన్లు సంబంధిత కంపెనీలు ఇస్తున్నట్లు ఏడిఏ బాబురావు తెలిపారు.జిల్లాలో 335 మంది ఎరువుల వ్యాపారస్తులకు 315 మంది ఈ పాస్ మిషన్లు కలిగి ఉన్నారన్నారు. మొబైల్ ద్వారా సాఫ్ట్వేర్ చేస్తున్న డీలర్లకు కొత్త మిషన్లు ఇస్తామన్నారు భూపాలపల్లి వ్యవసాయ శాఖ డివిజన్ లో బుధవారం ఈ కార్యక్రమాన్ని



ప్రారంభించగా శుక్రవారం వరకు డీలర్లందరూ తప్పకుండా సాఫ్ట్వేర్ను అప్డేట్ చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సూపరిండెంట్ శ్రీనివాస్,మహదేవపూర్ ఏడిఏ శ్రీపాల్,కాటారం ఏఓ పూర్ణిమ, మహాముత్తారం ఏఓ అనూష, మహాదేవపూర్ ఏవో సుప్ర జ్యోతి, ఆర్ సిఎఫ్ ప్రతినిధులు,ఏఈఓ లు రాజన్న,అస్మా,కాటారం మండల ఎరువుల అసోసియేషన్ అధ్యక్షులు కవ్వాలశేఖర్,ప్రధాన కార్యదర్శి జక్కు ఐలయ్య, కోశాధికారి బచ్చు ప్రభాకర్,ఉపాధ్యక్షుడు అల్లాడి చంద్రమౌళి,దోమ భాస్కర్,మలహార్ మండల శాఖ అధ్యక్షులు సాగర్ రావు,కోశాధికారి అల్లాడి సురేష్, మహాముత్తారం మండల అసోసియేషన్ అధ్యక్షుడు గట్టు సమ్మయ్య,వివిధ గ్రామాలకు చెందిన ఎరువుల దుకాణదారులు పాల్గొన్నారు.

### సింగరేణి వైద్య విభాగానికి

## ఏటా రూ.400 కోట్ల వ్యయం

◆ సింగరేణి వైద్యులు మీ సామర్థ్యం నిరూపించుకోండి ◆ అన్ని ఏరియాల వైద్యాధికారుల సమీక్షలో సీఎండీ బలరామ్

**కొత్తగూడెం మే 29 నవభూమి ప్రతినిధి:** సింగరేణి కార్మికులకు,వారి కుటుంబ సభ్యులకు వైద్య సేవలు అందించడం కోసం ఖర్చుకు వెనకాడకుండా అన్ని రకాల వైద్య పరీక్షల యంత్రాలు, ఔషధాలు సమకూర్చటానికి యాజమాన్యం సంసిద్ధంగా ఉందని ఇప్పటికే పలుమార్లు చెప్పానని, అయినప్పటికీ కొన్ని ఏరియా ఆసుపత్రుల నుండి ప్రతిపాదనలు పంపడంలో ఎందుకు శ్రద్ధ వహించడం లేదు అని సింగరేణి వైద్య శాఖపై సిఎండీ ఎన్.బలరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆయన సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియా ఆసుపత్రుల ప్రధాన వైద్యాధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏరియా ఆసుపత్రుల యాజమాన్యాలు తక్షణమే వారికి కావలసి ఉన్న కనీస వైద్య పరికరాలు, అవసరమైన మందుల ప్రతిపాదనలు పంపించాలని, తన తదుపరి తనిఖీలలో ఏ ఒక్క పరికరం లేదు అనే మాట రాకూడదని హెచ్చరించారు. వార్షిక ప్రణాళిక పేర్లతో సంబంధం లేకుండా ఎప్పటికప్పుడు ఏ ఏ పరికరాలు కావాలన్నది నిర్ధారించుకొని ప్రతిపాదనలు పంపించాలన్నారు. ఇప్పటికే ఏరియా ఆసుపత్రులకు వైద్యుల్ని కేటాయించామని, ఇంకా అవసరమైన వైద్యుల్ని, టెక్నీషియన్ లను సమకూర్చేందుకు యాజమాన్యం సంసిద్ధంగా ఉందన్నారు. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న రోగులకు ఏరియా ఆసుపత్రుల్లో వైద్యం అందించే అవకాశం ఉన్నప్పటికీ అలా చేయకుండా వెంటనే హైదరాబాద్ ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారని, తద్వారా గత మూడేళ్లలో 30 కోట్ల రూపాయలు ఉన్న రిఫరల్ బిల్లులు ఇప్పుడు రూ100 కోట్లకు చేరాయి అన్నారు.కంపెనీ డాక్టర్లు తమ సమర్థతను,నైపుణ్యాన్ని చూపించకుండా ప్రతి చిన్న కేసును రిఫర్



చేయడం ఆశ్చర్యం కలిగిస్తుంది అన్నారు. డాక్టర్లు అంకితభావంతో వైద్య సేవలు అందించాలని,విధి నిర్వహ ణలో పూర్తి క్రమశిక్షణ పాటిం చాలని ఆయన కోరారు. సింగరేణి ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణ కోసం యాజమాన్యం ఏటా 400 కోట్ల రూపాయలను వెచ్చిస్తోంది. ఆసుపత్రులను ఆధునీకరిస్తోందని తెలిపారు. హైదరాబాద్ లోనూ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు దిశగా ప్రయత్నాలు సాగుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో సింగరేణి లో పనిచేస్తున్న వైద్యులంతా పూర్తి అంకిత భావంతో పనిచేయాలని, కార్మికుల నమ్మకాన్ని గెలచుకోవాలని సూచించారు. గతంలో వైద్య సేవలకు నిధుల మంజూరులో అనేక ఆటంకాలు ఉండేవని, కానీ ఇప్పుడు ఎటువంటి కోతలు, తగ్గింపులు లేకుండా నిధులు మంజూరు చేయటానికి యాజమాన్యం సిద్ధంగా ఉందని, ఈ సానుకూల దృక్పథాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత ఆసుపత్రుల యాజమాన్యాలపై ఉందని ఛైర్మన్ పేర్కొన్నారు.కాగా కోవిడ్ వ్యాప్తి జరిగినట్లయితే దానిని ఎదుర్కొనేందుకు అన్ని ఏరియా ఆసుపత్రుల్లో తగిన విధంగా సంసిద్ధమై ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు(ఈ అండ్ ఎం),ఎల్వీ సూర్యనారాయణ రావు (ఆపరేషన్స్), కె.వేంకటేశ్వర్లు (పి అండ్ పి, పా),ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం.సుభానీ, జీఎం(మార్కెటింగ్) ఎన్.వి.రాజశేఖరరావు,చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఇక కార్పొరేషన్: జీఓ

**కొత్తగూడెం మే 29 నవభూమి ప్రతినిధి:**కొత్తగూడెం మునిసిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం జి ఓ జారీ చేసింది. పాల్వంచ మునిసిపాలిటీ మరియు కోమటిపల్లి, లక్ష్మీదేవిపల్లి, నిమ్మలగూడెం, మంగపేట, నాయకులుగూడెం, సుజాతనగర్, నర్సింహసాగర్ గ్రామ పంచాయతీలను విలీనం చేయడం ద్వారా కొత్తగూడెం మునిసిపాలిటీని మున్సిపల్ కార్పొరేషన్‌గా అప్‌గ్రేడ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం జి ఓ జజారీ చేసింది. 60 వార్డులుగా విభజించారు. కొత్తగూడెం మునిసిపల్ కార్పొరేషన్ 29.05.2025 నుండి ఏర్పాటు చేయబడినట్లు పరిగణించబడుతుందని జి ఓ లో పేర్కొన్నారు.మునిసిపల్ చట్టం, 2019లోని సెక్షన్ 14 ప్రకారం ఎన్నికైన సభ్యులు పదవీ బాధ్యతలు స్వీకరించి చైర్‌పర్సన్‌ను ఎన్నుకునే వరకు కౌన్సిల్ యొక్క అధికారాలను వినియోగించడానికి, విధులను నిర్వర్తించడానికి మరియు విధులను నిర్వర్తించడానికి కమీషనర్ సుజాత ను కొత్తగూడెం కార్పొరేషన్ కమిషనర్ గా నియమించారు. అలాగే ప్రత్యేక అధికారిగా నియమిస్తున్నట్లు తెలిపారు. ఇల్లందు కమీషనర్ శ్రీకాంత్ ని నియమిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.కోమటిపల్లి, లక్ష్మీదేవిపల్లి, నిమ్మళగూడెం, మంగపేట, నాయకులగూడెం, సుజాతానగర్ కార్యనిర్వాక/ప్రత్యేక అధికార్ల నుండి ఛార్జ్ తీదుకోవాలని తెలిపారు.ఆయా పంచాయతీ ల మినిట్స్ నిలిపివేయాలని కోరారు. గ్రామ పంచాయతీల మినిట్స్ పుస్తకాన్ని నిలిపివేయడం. కొత్తగూడెం మునిసిపల్ కార్పొరేషన్ పేరుతో జాతీయం చేయబడిన బ్యాంకులలో ఏదైనా ఒకదానిలో కొత్త బ్యాంకు ఖాతాను తెరవడం ద్వారా ప్రస్తుత బ్యాంకు ఖాతాలను మూసివేయడానికి. కార్యాలయ భవనం మరియు ఇతర బోర్డులపై కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ నేమ్ బోర్డును ఏర్పాటు చేయాలని జి ఓ లో పేర్కొన్నారు. పూర్వ గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు/కార్యనిర్వాహక అధికారులు తమ సహకారాన్ని అందించాలని మరియు కోమటిపల్లి, లక్ష్మీదేవిపల్లి, నిమ్మలగూడెం, మంగపేట, నాయకులుగూడెం, సుజాతనగర్, నర్సింహసాగర్ గ్రామ పంచాయతీల యొక్క అన్ని చరాస్తులు మరియు స్థిరాస్తులను కమిషనర్, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌కు బదిలీ చేయాలని కోరారు.ఈ విషయంలో నియమ నిబంధనలను సక్రమంగా పాటిస్తూ. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ 10.06.2025 నాటికి ఈ విషయంలో సమ్మతి నివేదికను తప్పకుండా సమర్పించాలని జి లో పేర్కొన్నారు..

## ఎరువులు ఈ పాస్ మెషిన్‌తోనే విక్రయాలు నిర్వహించాలి

### డీలర్లు విక్రయధరల పట్టికలను షాపులలో విధిగా ఏర్పాటు చేయాలి

### నల్గొండ జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్



**మిర్యాలగూడ నవభూమి, మే 29:-** రైతులకు నాసిరకం విత్తనాలు పురుగు మందులు అమ్మి కీడు తలపెట్టొద్దని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పిశ్రావణ్ కుమార్ అన్నారు. మిర్యాలగూడ మండల రైతువేదికలో గురువారం మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని ఇన్పుట్ డీలర్నను వానాకాలం సీజన్లో సమాయత్త పరుస్తూ నిర్వహించిన పునశ్చరణ సమావేశంలో శ్రవణ్ కుమార్ మాట్లాడుతూడీలర్లు అందరూ రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉంచాలన్నారు. విత్తనాలు కొన్న ప్రతి రైతుకు రసీదు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. నకిలీ విత్తనాలు విక్రయించినట్లయితే వారిపై శాఖాపర కఠిన చర్యలుతీసుకోవడంజరుగుతుందని హెచ్చరించారు. విత్తనాలు ఎమ్మార్పీ ధరకు మించి అమ్మరాదని, ఎరువులు ఈపాస్ మెషిన్ ద్వారా మాత్రమే విక్రయాలు నిర్వహించాలన్నారు. వ్యవసాయ అధికారులు ఎప్పటి కప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నకిలీ విత్తనాలు పెడదారి కట్టేందుకు సరిహద్దుల్లో చెక్ పోస్ట్ లు నిర్వహిస్తున్నామన్నారు. డీలర్లు అందరు షాప్ లలో విక్రయ ధరల బోర్డులను విధిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. సమావేశంలో మిర్యాలగూడ ఇంచార్జ్ ఎడిఎ డి.సైదానాయక్, ఇన్చార్జ్ ఏడిఏ మిర్యాలగూడ మండల వ్యవసాయ అధికారులు శివరాంకుమార్, విశ్వం, సరిత, కిషోర్ నాయక్, డివిజన్ పరిధిలోని డీలర్లు, ఏఈవోలు రమేష్ నాయక్,షఫీ,జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## కల్వకుర్తి ఫర్టిలైజర్ షాప్‌లలో విస్తృత తనిఖీలు చేపట్టిన అధికారులు

### వ్యవసాయ శాఖ లైసెన్స్ కలిగిన వ్యాపారుల దగ్గరే విత్తనాలు కొనాలి





**కల్వకుర్తి,మే 29,నవభూమిన్యూస్:-** కల్వకుర్తి పట్టణంలోని పలు వ్యవసాయ డీలర్స్,ఫర్టిలైజర్ షాపు లలో టాస్క్ ఫోర్స్ బృందాలు గురువారం విస్తృత తనిఖీలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో కల్వకుర్తి సబ్ ఇన్స్పెక్టర్ మాధవరెడ్డి, కల్వకుర్తి మండలవ్యవసాయ శాఖఅధికారి సురేష్ పాల్గొనడం జరిగింది.రైతులకు పలు సూచనలు చేశారు.పాకెట్ లో ఉన్న విత్తనాలనే కొని రసీదు భద్రపరచుకోవాలి రైతులకు తెలియజేశారు.అదేవిదం గా గ్రామాలలో వ్యవసాయ శాఖ లైసెన్సు లైసెన్సు లేకుండా వ్యాపారం చేసివారిదగ్గర విత్తనాలు కొనుగోలు చేయవద్దు అని కల్వకుర్తి మండల వ్యవసాయ అధికారి సురేష్ ఎస్సై మాధవరెడ్డి తెలియజేశారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు





**తిరుమలయపాలెం నవభూమి మే 29 :**అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామ సహాయము నరేష్ రెడ్డి అన్నారు గురువారం మండల పరిధిలోని మహమ్మదాపురం మేకల తండా తిప్పారెడ్డి గూడెం గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా లబ్ధిదారుల ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి గూడు కావాలనే దృఢ సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ గృహాలు మంజూరు చేస్తుందని ఒక్క ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇస్తుందని చెప్పారు లబ్ధిదారులు దళారులను నమ్మకుండా ఇంటి నిర్మాణం చేపట్టాలని ఆయన కోరారు. గత ప్రభుత్వం గ్రామాల్లో ఇండ్లు మంజూరు చేయకపోవడం 10 సంవత్సరాల బట్టి ఇల్లు లేని నిరుపేదలు ఎంతోమంది ఉన్నారని ప్రస్తుతం మొదటి విడత ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు వేగవంతంగా నిర్మాణాలు చేపట్టాలని పేర్కొన్నారు రెండోదశలో ఇందిరమ్మ గృహాలు మంజూరు అవుతాయని ఎవరు అధైర్య పడవద్దు అని ఆయన చెప్పారు ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడిని ధనవంతులుగా చేయటమే పేదల ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులుమాజీ సర్పంచ్ నరసయ్య సునీత గారు, సుధాకర్ ,పిడమర్తి రాజేష్ గారు,వేల్పుల నవీన్ ,వేల్పుల వెంకటేష్ ,పూసులూరిరమేష్ కృష్ణ బోడ బాలాజీ,గుగులోత్ గణేష్ ,భూక్యా బాలకృష్ణ ,బానోత్ శంకర్ ,బోడ ఉపేందర్ ,వాకుడోత్అన్వేష్ ,హరిదాస్ శ్రీకాంత్ ,హచ్చ్ నెహ్రు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్రసాధనలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకం

**కుత్బుల్లాపూర్ : మే 29:(నవభూమి ప్రతినిధి)**తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు నినాదంతో తెలంగాణ జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో ఈనెల 31 న హైదరాబాద్ లోని జల విహార్ లో నిర్వహిస్తున్న 25 వసంతాల రజతోత్సవాల సంబురాల పోస్టర్లను తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్(టీయూడబ్ల్యూజే )143 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ సమక్షంలో కుత్బుల్లాపూర్ అధ్యక్షులు సుధీర్ మంకాల ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ గౌడ్, కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్ల కార్పొరేటర్లు కొలుకుల జగన్, మంత్రి సత్యనారాయణ, బి. విజయ్ శేఖర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేష్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధన కోసం జర్నలిస్టులు పిడికిలి బిగించి తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ నాయకత్వంలో, మారుతి సాగర్ సారథ్యంలో జరగనున్న రజతోత్సవ సంబరాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయు సభ్యులు రంగు వెంకటేష్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శివాజీ, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉద్దండపురం వెంకటేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు సుగ్రీవుడు ముదిరాజ్, సీనియర్ జర్నలిస్ట్ కుంట అనిల్ కుమార్, టీయూడబ్ల్యూజే హెచ్ –143 కుత్బుల్లాపూర్ ప్రధాన కార్యదర్శి సింగిరెడ్డి కృష్ణారెడ్డి, టెంజు అధ్యక్షులు జనార్దన్ రెడ్డి,ఉపాధ్యక్షులు మాధవరెడ్డి, రవీందర్ రెడ్డి, గణేష్ రెడ్డి, రాజిరెడ్డి, రమణ, సంతోష్, సంతోష్ రెడ్డి,కృష్ణ పంతులు, బాన్సాడ వెంకటేష్, జుట్టు సాయిలు, కళ్యాణ్, ఎర్రం పెంటయ్య, అనంతరావు, శివ, సతీష్, ఎన్. శివ కుమార్, పాండురంగం, పి. శివ కుమార్, ప్రసాద్, రవి, మణి తదితరులు పాల్గొన్నారు.

## కల్వరాళ్ల గ్రామంలో సీఎం సహాయ నిధి చెక్కులను అందజేసిన జిల్లా పర్యాటక శాఖ అధికారి



**వీపనగండ్ల మే 30 నవభూమి :**వీపనగండ్ల మండల కల్వరాల గ్రామానికి చెందిన పొచమోనీ కురుమయ్య మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో సీఎం రేవంత్ రెడ్డి సహాయ నిధి నుంచి మంజూరు అయిన 21,500 రూపాయల సీఎం సహాయ నిధి చెక్కును నాగర్ కర్నూలు జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బూనోది పెంటయ్య పోచమోనీ కురుమయ్య అందజేశారు. ఈ సందర్భంగా పర్యయాటక శాఖ అధికారి కల్వరాల్ల నరసింహ మాట్లాడుతూ,,, కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల పేదల కోస ఆరోగ్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం సహాయం అందిస్తూ ప్రతి ఒక్కరు కి సంక్షేమ పథకాలు మంత్రి జూపల్లి సహాయ సహకారాలతో అందే విధంగా చూస్తామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగపురం తిరుపతయ్య, చింత దయాకర్, కొత్తకోట భాస్కర్, సుగ్రీవుడు, తిరుపతయ్య, దర్గయ్య, మీనిగే బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## బలమైన నాయకుడు కాశెట్టి తెలంగాణ ఉద్యమ నాయకుడు

### రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక స్థానం ప్రజలందరికీ సుపరిచితుడు విలువలు నిబద్ధతకు ప్రతి రూపం



**జన్నారం,-నవభూమి :-** రాజకీయంలో సవాళ్ళను స్వీకరించే వ్యక్తిత్వం. సాంప్రదాయాన్ని స్వీకరించే మనస్తత్వం, కష్టపడే తత్త్వం ఇతరులకు సహాయం చేసే మనసు రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకుని విలువలు నిబద్ధతకు నిదర్శంగా నిలిచి బీసీ సామాజిక వర్గానికి వెన్నెముక లాగా సేవలు అందిస్తున్న మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు బాధపెల్లి గ్రామం మాజీ సర్పంచ్ కాసెట్టి లక్ష్మణ్ లక్ష్మి ప్రస్తుతానికి ఆయన మండలంలోని ప్రజలందరికీ తెలిసిన వ్యక్తి గ్రామ సర్పంచ్ గా గ్రామాన్ని అభివృద్ధి పరిచారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఉద్యమ నాయకునిగా పోరాడారు రాజకీయంగా ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండే మనస్తత్వం ఆయనది నిరాడంబరానికి నిలువెత్తు నిదర్శనం విశ్వసనీయత మారు పేరుగా ప్రజలు ఆయనను అభిమానిస్తారు. బీసీ సామాజిక వర్గానికి ఒక దిక్సూచిలా మున్నూరు కాపు మండల అధ్యక్షునిగా సేవలు అందిస్తున్నారు ఆయన ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామంలో కమిటీలు ఎన్నుకోబడ్డాయి సంఘ బలోపేతం కోసం కృషి చేస్తున్నారు మండలంలో ఒక బలమైన నాయకుడిగా పేరు ఉంది.

## కాళేశ్వరం డైరెక్టర్ కాటం సత్యంని ఘనంగా సన్మానించిన లైన్స్ క్లబ్ సభ్యులు

### కాటం సత్యంలాగా ప్రజల్లో కలిసిపోయి ప్రజల మన్ననలు పొందడం ప్రతి నాయకుడు అలవాటు చేసుకోవాలి

### మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి



**రామగిరి, మే 29 నవభూమి న్యూస్:** రామగిరి మండలం లైన్స్ క్లబ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో లైన్స్ క్లబ్ సభ్యులు అందరూ కలసి కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ కాట%శీ% సత్యం ని గురువారం ఘనంగా సన్మానించడం జరిగింది 12 రోజులు సరస్వతి పుష్కరాలు జరుగగా అక్కడే ఉండి రామగిరి మండలం కు సంబంధించిన ప్రజలకు పార్టీలకతీతంగా వారికి సహాయ సహకారాలు అందించిన ఘనత కాటం సత్యందేనని మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి అన్నారు పార్టీలకతీతంగా లైన్స్ క్లబ్ సభ్యులందరం కలిసి కాటం సత్య%శీ% సన్మానించడం శుభ పరిణామం ప్రజల మన్ననలు పొందడం ప్రతి నాయకుడు అలవాటు చేసుకోవాలి ఏ పదవి వచ్చినా కూడా కాట%శీ% సత్యం లాగా ప్రజల్లో ఉండాలని అందరూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మొలమూరు శ్రీనివాస్, డైరెక్టర్స్ బెల్లం శ్రీనివాస్, కళాధర్ రెడ్డి, సురేష్ బాబు చారి నజీమ్ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ పుత్రోత్సాహం ఆకాశాన్ని తాకింది!




**కొత్తగూడెం-నవభూమి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పుత్రోత్సాహం ఆకాశాన్ని తాకింది.! తన సతీమణి శ్రద్ధ జితేష్ వి పాటిల్ పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. ప్రభుత్వ వైద్యశాలలపై ప్రజల్లో నమ్మకాన్ని పెంచిన కలెక్టర్ జితేష్ వి పాటిల్ ని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు అభినందించారు.

### పేద విద్యార్థుల పట్ల

# గురుకుల సెక్రెటరీ వైఖరీ దుర్మార్గం

◆అనుచిత వ్యాఖ్యలు చేసిన గురుకుల సెక్రెటరీని పదవినుండి తొలగించాలి :పిడిఎస్యు డిమాండ్




**ఖమ్మం, నవభూమి మే 29 :** పేద, దళిత విద్యార్థులపై వివక్ష చూపుతూ అనుచిత వ్యాఖ్యలు చేసిన సాంఘీక సంక్షేమ గురుకుల సెక్రెటరీ అలుగు వర్షిణీ ని వెంటనే గురుకుల సెక్రెటరీ పదవినుండి తొలగించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగూరి వెంకటేష్, జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోషల్ వెల్ఫేర్ గురుకుల రాష్ట్ర సెక్రటరీ అలుగు వర్షిణి గురుకుల విద్యార్థులుపై అనుచిత వాక్యాలను నిరసిస్తూ పిడిఎస్యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అలుగు వర్షిణి దిష్టి బొమ్మను గురువారం మున్సిపాలిటీ సెంటర్ నందు దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగూరి వెంకటేష్, జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ లు మాట్లాడుతూ పేదవిద్యార్థులను బాత్రూంలు క్లీన్ చేసుకోవాలని, వంట చేసుకోవాలని, ఊడ్చుకొని తూడ్చుకోవాలని ఒక ఐఏఎస్ అధికారి గురుకుల సెక్రటరీ అలుగు వర్షిణి వ్యాఖ్యలను పిడిఎస్యు కమిటీ త్రీవరంగా ఖండించింది. ఎవరైనా పిల్లల పక్షాన తల్లిదండ్రులు ప్రశ్నిస్తే వారి పిల్లలకు షోకాజ్ నోటీస్లు ఇస్తారా.,? 40 సంవత్సరాల సోషల్ వెల్ఫేర్ గురుకుల చరిత్రలో ఇంతటి మానవత్వం లేని సెక్రటరీని ఎక్కడ కూడా చూడలేదని దుయ్యబట్టారు. దళిత విద్యార్థులకు గతంలో కంటే మెరుగైన విద్యను అందించాలని ఐఏఎస్ అధికారిగా గురుకుల సెక్రటరీని నియమిస్తే ఇంత వివక్షత చూపుతారా అని ప్రశ్నించారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కస్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పేద, దళిత విద్యార్థులు ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదువుకునే స్తోమత లేకనే మయనీయులైన మేధావులు అలోచనచేసి గురుకులాలను ఏర్పాటుచేశారని కొనియాడారు. గురుకులాల్లో ప్రైవేట్, కార్పోరేట్ కు ధీటుగా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని అన్నారు. గురుకులాల్లో సెక్రెటరీ గా పనిచేసిన ఎవ్వరూ కూడా విద్యార్థులను విద్యకు దూరంచేసే ఇలాంటి దారుణ సంఘటనలకు పాల్పడలేదన్నారు. గురుకుల సెక్రెటరీగా అలుగు వర్షిణీ బాధ్యతలు చేపట్టిన దగ్గర నుండి గురుకులాలను బ్రష్టుపట్టించే విధంగా వివాస్పద నిర్ణయాలు తీసుకోవడం, వ్యాఖ్యలు చేయడం ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొస్తున్నాయన్నారు. అందులో విద్యార్థులు లేరనే సాకుతో రాష్ట్ర వ్యాప్తంగా 12 గురుకుల ఇంటర్ కళాశాలలను తొలగించి సుమారు వెయ్యిమంది విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారు. గురుకులాల్లో ఎన్నో ఏండ్లుగా పనిచేస్తున్న ల్యాబ్ అటెండర్స్ కు ఏప్రిల్, మే నెలల జీతాలు ఇవ్వలేదు, ఎలక్ట్రీషన్లకు జీతాలు ఇవ్వకుండానే నిర్ధాక్ష్యణ్యంగా తొలగించారు. తెలంగాణ వ్యాప్తంగా పనిచేస్తున్న ఏసిటీలకు ఏప్రిల్ జీతాలు ఇవ్వకుండా తొలగించారు. పాఠశాలలో పనిచేస్తున్న స్వీపింగ్, శానిటేషన్ వర్కర్స్కు బిల్లులు ఇవ్వకుండానే తొలగించారు. తాత్కాలిక, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఏప్రిల్ నెల జీతాలు ఇవ్వలేదు. గత నాలుగు నెలలుగా కాంట్రాక్టర్లకు(స్వీపింగ్, చికెన్, మటన్, కూరగాయలు, పండ్లు, క్యాటరింగ్, కిరాణం) బిల్లులు ఇవ్వలేదు. గురుకుల విద్యార్థినులకు గత 3 నెలలుగా కాస్మోటిక్ చార్జీలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. అదేవిధంగా మహిళల పాఠశాలలు, ఎక్కడా లేని విధంగా కళాశాలలో పురుష సిబ్బంది ఉండొద్దని ఆదర్స్ జారీచేయడం కూడా వివాదస్పద నిర్ణయాలే అని విమర్శించారు. నిజామాబాద్ జిల్లా బిక్కనూరు పాఠశాలలో ఎలక్ట్రీషన్ ను తొలగించడం వలన కరెంట్ పని తెలియని అటెండర్ విద్యుత్షాఖ్ కు గురై మరణించడం జరిగిందన్నారు. దీనికి గురుకుల సెక్రెటరీ బాధ్యత వహించాలన్నారు. గురుకుల సెక్రెటరీ తీసుకున్న వివాదస్పద నిర్ణయాలే వీటన్నిటికి కారణమని గురుకుల పేరెంట్స్ కమిటీలు, గురుకుల యూనియన్లు కూడా ఆరోపిస్తున్నాయని వివరించారు. వెంటనే గురుకుల సెక్రెటరీ ని తొలగించి గతంలో మాదిరిగానే గురుకుల విద్యాలయాలను కొనసాగించాలని, తొలగించిన నిరుద్యోగులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా నాయకులు యశ్వంత్, సందీప్, ప్రాణవ్, ప్రసాద్, పేరాల వెంకటేష్, జీవన్, మాజీ రాష్ట్ర నాయకులు మురళి, జిల్లా నాయకులు తిమ్మిడి రఘు, నసీర్, అనిల్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.


### తొలిబడి అమ్మ వడి..

# మలి బడి అంగన్వాడి బడి

◆ కొత్తగూడెంలో ఇందిరమ్మ అమృతం పథకం◆ ప్రారంభోత్సవంలో మంత్రి ధనసరి అనసూయ

◆ త్వరలోనే ఆశా వర్కర్లకు జీతాల పెంపు






**కొత్తగూడెం మే 2 నవభూమి ప్రతినిధి:** తొలి బడి అమ్మవడి మలి బడి అంగన్వాడి బడి అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ, శిశు, వయోవృద్ధుల సంక్షేమ శాఖల మంత్రి ధనసరి సీతక్క అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా ముందుగా మంత్రి పాత కొత్తగూడెం నుండి పెనుబల్లి రోడ్డు 0/600 వద్ద 6.50 కోట్ల రూపాయలతో నిర్మించనున్న హై లెవెల్ బ్రిడ్జి పనులకు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు,తో కలిసి శంకుస్థాపన చేశారు.అనంతరం మంత్రి కొత్తగూడెం క్లబ్ లో ఏర్పాటుచేసిన ఇందిరమ్మ అమృతం పథకం ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ ఏర్పాటు చేసిన స్టాల్స్ ను మంత్రి పరిశీలించారు.ఆడపిల్లలకు శక్తినిద్దాం..ఆరోగ్య తెలంగాణను నిర్మిద్దాం అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ఇందిరమ్మ అమృతం పథకాన్ని మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోలిక బలరాం నాయక్, ఎమ్మెల్యేలు తెల్లంవెంకట్రావు, కోరం కనకయ్య, పాయంవెంకటేశ్వర్లు, జారే ఆదినారాయణ, మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అనిత రామచంద్రన్, మహిళ, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కాంతి వెస్లీ, ఐటిడిఏ పిఓ రాహుల్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ కౌమార బాలికల్లో రక్తహీనతను నివారించేందుకు ఇందిరమ్మ అమృతం పేరిట ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా మూడు జిల్లాల్లో 50 వేల 269 మంది బాలికలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. 14 నుండి 18 సంవత్సరాల లోపు బాలికలకు ఈ ఇందిరమ్మ అమృతం పథకం ద్వారా మిల్లెట్స్ తో కూడిన చిక్కీలను నెలకు రెండు ప్యాకెట్లు అందింస్తామన్నారు. ఆడపిల్లను ఎదగనిద్దాం, బ్రతకనిద్దాం, గౌరవిద్దాం..వారిని ప్రోత్సహించి లక్ష్యాలను సాధిద్దాం అని మంత్రి పిలుపునిచ్చారు. అంగన్వాడీ కేంద్రాలన్నింటిని ప్రీ ప్రైమరీ పాఠశాలలుగా మార్చనున్నామని, పిల్లలందరికీ నర్సరీ పాటలతో పాటు ఆహారం అందిస్తామన్నారు. ప్రైవేటు పాఠశాలకు వెళ్లి తల్లిదండ్రుల కష్టార్జితాన్ని వృధా చేయకుండా అంగన్వాడీ కేంద్రాలు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తయారు చేస్తున్నామన్నారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా అంగన్వాడీ కేంద్రాలలో ఏక రూప దుస్తులను అందిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలు ఆడుకోవడానికి 57 రకాల ఆట వస్తువులను అందుబాటులో ఉంచామన్నారు. త్వరలోనే గర్భిణీ స్త్రీలు కింద కూర్చోకుండా అన్ని అంగన్వాడి కేంద్రాలలో బల్లలను ఏర్పాటు చేస్తామన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పంపిణీ చేస్తున్న బాలామృతం కొంత మార్చి పిల్లలు ఇష్టంగా తినే విధంగా, రుచికరమైన పదార్థాలను వాళ్ల ఆరోగ్యాన్ని పెంపొందించి బలంగా తయారయ్యాలాగా అందిస్తామన్నారు. అంగన్వాడి సెంటర్ల నుండి దేశ భవిష్యత్ నిర్మాణం అవుతదని మంత్రి అన్నారు. అంగన్వాడి టీచర్లు పిల్లలకు పౌష్టికాహారం అందించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలను ఆకర్షించే విధంగా బొమ్మలు, పెయింటింగ్ ఇటువంటి వాటి ద్వారా పాఠాలు బోధించాలన్నారు. జిల్లాలో మహిళ, శిశు సంక్షేమ శాఖ వారు తయారు చేసిన వేస్ట్ నుండి బెస్ట్ చాలా ఆకర్షించిందని వాటిని రాష్ట్రవ్యాప్తంగా చూపెడతామన్నారు. మొట్టమొదటిసారిగా అంగన్వాడీ కేంద్రాలకు నెలరోజుల వేసవి సెలవులను ప్రభుత్వం ప్రకటించింది అన్నారు. అంగన్వాడీ టీచర్లు ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్నటువంటి రిటైర్మెంట్ బెనిఫిట్ రెండు లక్షల రూపాయలు అందించడానికి ఆమోదం తెలుపుతూ నిన్న సాయంత్రం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సంతకం చేశారని తెలిపారు. చిన్న చిరు ఉద్యోగుల కష్టాలు కన్నీళ్లు తుడవడమే ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి అన్నారు. రాబోయే కాలంలో ఆశ వర్కర్ల జీతాల పెంపు, రెగ్యులైజేషన్ చేస్తామని తెలిపారు. ప్రభుత్వం అందించే పథకాలు క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరికి అందే విధంగా ఉద్యోగస్తులు సహకరించాలన్నారు. విద్యార్థుల అభివృద్ధికి అమ్మ, నాన్న, ఉపాధ్యాయులు ఈ ముగ్గురు మాత్రమే కీలకమని తెలిపారు. మిషన్ వాత్సల్య పథకం కింద తల్లిదండ్రులు లేని పిల్లలకు అండగా ప్రభుత్వం నెలకు 4 వేల రూపాయలను అందజేస్తున్నట్లు మంత్రి తెలిపారు. తల్లితండ్రులు లేని పిల్లలు బాధపడొద్దని ఇంత పెద్ద ప్రభుత్వం మీ వెంట ఉందని మంత్రి అన్నారు. ఈ పథకం కింద జిల్లాకు మంజూరు అయిన 74 లక్షల 64 వేల రూపాయల చెక్కును పిల్లలకు మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, అధికారులు, సిపిఐ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు జమలాపురం నుండి యువ చైతన్య సైకిల్ యాత్ర ప్రారంభం

**ఎర్రుపాలెం, నవభూమి,మే 29:** యువతచెడు వ్యస నాలకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని దురాల వాట్లకు వ్యతిరేకంగా యువత బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలనే ధ్యేయంతో నేడు శు క్రవారం జమలాపురం లో ప్రారంభంకానున్న యువ చైతన్య సైకిల్ యాత్రకు యువత పెద్ద ఎత్తున తరలిరావాలని డివైఎఫ్ఐజిల్లా అధ్య క్షుడు మద్దాల ప్రభాకర్ రావు పిలుపు నిచ్చారు.ఖమ్మంజిల్లా వ్యాప్తంగా నిర్వ హించబడుతున్న యువచైతన్య సైకిల్ యాత్ర మండల పరిధిలోని జమలాపురం గ్రామం నుండి ప్రారంభమవుతుందని తెలిపారు.యువత మాదకద్రవ్యాలు, గంజాయి లాంటిదురాలవాట్లు వలన ఎలా చెడిపోతుందో కుటుంబాలు ఎలా విచ్ఛిన్నమవుతున్నాయో అవగాహన కల్పించడానికి తొలుత సైకిల్ యాత్ర ప్రారంభోత్సవ ఉపన్యాసం ఉంటుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మధిర సీనియర్ సివిల్ జడ్జి అసిస్టెంట్ సెషన్స్ జడ్జి ఎన్ ప్రశాంతి,తాసిల్దార్ మన్నే ఉషా శారద,మధిర సీఐ డి మధు,మండల వైద్యాధికారి ప్రశాంత్,ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ జె రామ్మూర్తి,బార్ అసోసి యేషన్ ప్రెసిడెంట్ బోజడ్ల పుల్లారావు, ఎంఈఓ బి మురళీమోహన్రావు,స్థానిక ఎస్సై ఆర్ రమేష్ పాల్గొననున్నట్లు తెలిపారు.ఈ సైకిల్ యాత్ర జమలాపురం నుండి ప్రారంభమై బంజర,కంద్రిక,తెల్ల పాలెం,ఎర్రుపాలెం,మీనవోలు గ్రామాల నుండిజిల్లావ్యాప్తంగానిర్వహించనున్నట్లు తెలిపారు.సైకిల్ యాత్ర ప్రారంభం సందర్భంగా యువకులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వాగతం పలికి ఆశీర్వదించాలని కోరారు.



## జైహింద్ ర్యాలీకి తిరిగి వెళ్లిన ఐఎన్టీయూసీ నాయకులు





**కుత్బుల్లాపూర్ – మే 29:(నవభూమి ప్రతినిధి)** సిఎం జై హింద సభకు తరలిన జగదిరిగుట్ట డివిజన్ కార్యకర్తలు దేశం కోసం ప్రజల కోసం బలిదానాలకు కాంగ్రెస్ కాంగ్రెస్ కార్యకర్తలు సిద్ధం ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్జగద్గిరిగుట్ట ఆపరేషన్ సింధూరం నేపథ్యం వందలాది మంది కార్యకర్తలులోసైనికులకుసంఘీభావంగా నిజాంపేట బాచుపల్లి రోడ్లు కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన జైహింద్ సభకు వందలాది మంది కార్యకర్తలు జగదీర్ గుట్ట నుండిబయలుదేరినిజాంపేటకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకుసభకు కదిలి వెళ్లారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడఐలయ్య గౌడ్ మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర బిజెపి రాజకీయం చేస్తుందని నరేంద్ర మోడీ దేశం యొక్క సైనికుల త్యాగాలను రాజకీయ లబ్ది కోసం ఉపయోగించుకుంటున్నారని అన్నారు కాంగ్రెస్ పార్టీ ఇందిరాగాంధీ పాకిస్తాన్ పై యుద్ధం చేసి భద్రకాళిగా దుర్గ మాతగాఆదిశక్తిగా నిలిచారని ప్రపంచ దేశాలు పొగిడినయని గుర్తు చేశారు భారత సైన్యం వెంట కాంగ్రెస్ పార్టీకార్యకర్తలసైన్యంనిలబడుతుందని అన్నారు దేశం కోసం ప్రాణాలు బలిదానం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుల చరిత్రను మరువలేరని అన్నారు యావత్ భారత ప్రజలు భారత సైన్యం పక్ష నిలబడి దేశం కోసం ఉంటారని అన్నారు ఈ కార్యక్రమంలో ఓబిసి కోఆర్డినేటర్ భరత్ గౌడ్ ఓబీసీ జాతీయ ఉపాధ్యక్షులు ఏం జనార్ధన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సయ్యద్ రసీదు డివిజన్అధ్యక్షులు గణేష్ టెంపుల్ చైర్మన్ నరేందర్ రెడ్డి రవీందర్ రెడ్డి డి యాదగిరి మహిళ కాంగ్రెస్ నాయకులు హైమావతి చంద్రకళ భాగ్యమ్మ లక్ష్మీ తదితరులు రాలిగా బయలుదేరారు.


## భారత సైనికులకు మద్దతుగా కాంగ్రెస్ జైహింద్ ర్యాలీ



**కూకట్ పల్లి, మే 29, (నవభూమి ప్రతినిధి) :** భారత సైనికులకు మద్దతుగా, బీజేపీ కుట్ర రాజకీయాలకు వ్యతిరేకంగా ఏఐసీసీ పిలుపు మేరకు మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో జై హింద్ ర్యాలీ, సభ ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో కేపీజీఆర్ కన్వెన్షన్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి, ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ%ూ% దేశాన్ని ఓటు రాజకీయాల కోసం చీల్చాలని చూస్తున్న బీజేపీ కుట్రలను ప్రజలు తిప్పికొడతారని తెలిపారు. దేశ భద్రత కోసం ప్రాణాలు అర్పిస్తున్న సైనికులకు ఇది మద్దతుగా చేస్తున్న కార్యక్రమన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ఏఐసీసీ సభ్యుడు రోహిత్ చౌదరి, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ సీనియర్ నేతలు, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## అరికెపూడి గాంధీ దంపతులకు పలువురు శుభాకాంక్షలు


### ఘనంగా 40వ వివాహ వార్షికోత్సవ వేడుకలు



**కూకట్‌పల్లి, మే 29, (నవభూమి ప్రతినిధి) :**పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ దంపతుల 40వ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురంధర్‌రెడ్డి, సంజీవరెడ్డి ఆధ్వర్యంలో శివసాగర్, చంద్రమౌళి, సాగర్, సంపత్, లక్ష్మీనరసయ్య, శ్రీనివాస్‌రెడ్డి, మల్లయ్య, చంద్రమౌళి తదితరులు వివేకానంద నగర్ లోని నివాసంలో ఎమ్మెల్యే గాంధీ దంపతులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అరికెపూడి గాంధీ, శ్యామలాదేవి ఆదర్శ దంపతులుగా సమాజానికి మార్గదర్శకులవుతున్నారన్నారు. వారు అష్ట ఐశ్వర్యాలతో, ఆరోగ్యంగా, చిరునవ్వుతో నిండిన శతజీవులు కావాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నామని తెలిపారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలు సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి

### బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్,



**కుత్బుల్లాపూర్ –మే 29:(నవభూమి ప్రతినిధి )**ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద భాగ్యలక్ష్మి కాలనీ కి చెందిన కె.కిరణ్ కుమార్ తండ్రి కె.కేదారి(41) ఆరోగ్య పరిస్థితి బాగాలేదని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గహ వైద్య సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లబ్ధిదారుడు కె.కిరణ్ కుమార్ కు 2.00 లక్షల రూపాయలను మంజూరు చేయించి లబ్ధిదారుడికి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ఎదురుచూసేవారు ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు విజయ్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.